ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి : 18 సంచిక : 309 ఆదివారం, జులై 6, 2025 పేజీలు:4 వెల: 1 రూ/

Published from Hyderabad, Medak Nalgonda, Karimnagar, Warangal, Khammam

# తెలంగాణలో సవాల్ పాలిటిక్స్

## ప్రాజెక్టులపై చర్చ అసెంబ్లీలోనా.? ప్రెస్ క్లబ్‌లోనా.?



**హైదరాబాద్** తెలంగాణ రాజకీయాల్లో నీరు నిప్పులు కురిపిస్తోంది. నీటి వాటాల ఒప్పందాలు, బనకచర్లపై చర్చించేందుకు ఎన్ని రోజులు కావాలంటే అన్ని రోజులు అసెంబ్లీ లో చర్చిద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే సవాల్ విసురుతున్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ రావాలని డిమాండ్ చేస్తున్నారు. తాజాగా ఎల్బీ స్టేడియంలో జరిగిన సభలోనూ ఇదే సవాల్ చేశారు. దీనిపై కేటీఆర్ స్పందించారు. 72 గంటల సమయం ఇస్తున్నాం ప్రిపేర్ అయి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కు రావాలని రివర్స్ కౌంటర్ వేశారు. రేవంత్ రెడ్డి స్థాయికి కేసీఆర్ అక్కర్లేదని తాము చాలని కేటీఆర్ అన్నారు. కేటీఆర్ కౌంటర్ పై కాంగ్రెస్ నేతలు మండి పడుతున్నారు. అసెంబ్లీకి రమ్మంటే ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెడతామని అనడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ కేటీఆర్ కు అర్థం కానట్లుందని మంత్రి సీతక్క అన్నారు. విదేశాల్లో ఉన్న కేటీఆర్ తాను తెలంగాణకు వచ్చినట్లు చెప్పేందుకే మీడియా సమావేశం పెట్టినట్లు ఉందని ఎద్దేవా చేశారు.అసెంబ్లీలో చర్చిద్దాం రా అంటే కేటీఆర్ ప్రెస్‌క్లబ్‌కు రమ్మనడం ఏంటి? ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకుంది ప్రెస్‌క్లబ్‌లో చర్చించడానికి కాదన్నారు. బీఆర్ఎస్ డెడ్ అయిన పార్టీ డెడ్‌లైన్ పెట్టడం విడ్డూరంగా ఉంది. కేటీఆర్ నీ సొంత చెల్లే నిన్ను నాయకుడిగా గుర్తించడం లేదంటూ సీతక్క ఎద్దేవా చేశారు. పొన్నం ప్రభాకర్‌తో పాటు ఇతర నేతలు కూడా ఇవే సవాళ్లు చేశారు.మరో వైపు కేసీఆర్ రెండు రోజుల్లో ప్రెస్ మీట్ పెట్టే అవకాశాల ఉన్నాయని బీఆర్ఎస్ వర్గాలంటున్నాయి. కాళేశ్వరం, బనకచర్ల వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలపై కేసీఆర్ ప్రెస్మీట్ పెడతారని అంటున్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేన్‌తో కేసీఆర్ చేసుకున్న

మిగతా 2లో



# ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు రాసిపెట్టుకోండి

**- రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ** అమెరికాతో వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని, ఈ విషయంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప ఏమీ చేయలేరని ఆయన వ్యాఖ్యానించారు. తన మాటలను రాసిపెట్టుకోవాలంటూ సవాల్ విసిరారు. మూడు నెలల క్రితం భారత్‌పై అమెరికా 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సుంకాల సస్పెన్షన్ గడువు జులై 9తో ముగియనుండటంతో ఆలోగా ఓ వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు ఇరు దేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే

మిగతా 2లో

# ప్లేస్ నువ్వు చెప్పినా సరే.. నన్ను చెప్పమన్నా సరే

**- రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఛాలెంజ్**



**హైదరాబాద్** ఎల్బీస్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాల్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఎవరి హయాంలో రైతులకు మేలు జరిగిందో చర్చించేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా చర్చకు రెడీ అని ప్రకటించారు. అసెంబ్లీలోనైనా చర్చిద్దామని పిలుపునిచ్చారు. ఇంకా కావాలంటే సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో అయితే మరీ మంచిదన్నారు. ఈ ఉదయం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రైతుల సంక్షేమంపై చర్చించేందుకు రేవంత్ రెడ్డికి 72 గంటల సమయం ఇచ్చారు కేటీఆర్. చేసినవాటిపై ప్రిపేర్ అయ్యేందుకు ఈ టైంలో ఇచ్చినట్టు పేర్కొన్నారు. "8వ తేదీ

మిగతా 2లో

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామచందర్‌రావు బాధ్యతల స్వీకరణ

**- ఎన్నికల హామీలపై నిలదీత - హాజరైన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ**
**- గజమాలతో రామచందర్‌రావుకు ఘన సత్కారం - బాధ్యతల స్వీకరణకు ముందు ఆలయాల్లో ప్రత్యేక పూజలు**



**హైదరాబాద్** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎన్‌రామచందర్‌రావు పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం మీడిమాతో మాట్లాడారు. పార్టీలో విబేధాలపై మాట్లాడారు. తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓపెన్ లెటర్ రాశారు. ఎన్నికల హామీల అమలుకు ఇంకా ఎన్ని రోజులు కావాలని నిలదీశారు. ఇప్పటికే ఆరు వందల రోజులు పూర్తి అయ్యాయని హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత తెలంగాణ బీజేపీ అధ్యక్షునిగా రామచందర్‌రావు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయనతోపాటు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితోపాటు ఇతర సీనియర్ నేతలు ఉన్నారు. పార్టీలో ఎలాంటి బేధాభిప్రాయాలు లేవని మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. అంతా ఒకటేనని చెప్పుకొచ్చారు. కష్టపడే వాళ్లకు గుర్తింపు ఉంటుదని చెప్పడానికి తనకు వచ్చిన పదవే ఎగ్జాంపుల్ అన్నారు.పార్టీకి రాజీనామా చేస్తున్న వారిపై స్పందించిన రామచందర్‌రావు బీజేపీ విధానాలు నిర్ణయాలు నచ్చనివారు వెళ్లిపోవడం వల్ల జరిగే నష్టమేమీ లేదని అన్నారు. పార్టీలో పార్టీ పటిష్ఠానికి పనిచేసే వాళ్లకు కచ్చితంగా గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. బీజేపీలో ఎలాంటి విభేదాలు లేవని అంతా

మిగతా 2లో

# ఆదాయ సమానత్వంలో భారత్ సత్తా

## - ప్రపంచంలోనే 4వ స్థానం



**న్యూఢిల్లీ** ఆదాయ సమానత్వం విషయంలో భారతదేశం ప్రపంచంలోనే ఒక ఆదర్శవంతమైన దేశంగా నిలుస్తోంది. ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ఆదాయ పంపిణీలో అసమానతలను కొలిచే 'గిని సూచీ'లో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించి, ప్రపంచంలోనే 4వ స్థానంలో నిలిచింది. స్లోవాక్ రిపబ్లిక్, స్లోవేనియా, బెలారస్ మాత్రమే భారత్ కంటే ముందున్నాయి. అమెరికా, చైనాతో పాటు జీ7, జీ20 కూటమిలోని అన్ని అగ్ర దేశాలను భారత్ వెనక్కి నెట్టడం విశేషం. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం, భారత్ 'గిని సూచీ' స్కోరు 25.5గా నమోదైంది. ఇదే సమయంలో చైనా (35.7), అమెరికా (41.8) వంటి దేశాలు భారత్ కంటే చాలా వెనుకబడి ఉన్నాయి. 2011లో 28.8గా ఉన్న 'గిని'

మిగతా 2లో

# ఇక రోజుకు 10 గంటలు పని

**- తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం**
**- ఉద్యోగుల పని వేళల పరిమితిని సవరించిన ప్రభుత్వం**
**- రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు**
**- వారంలో పని వేళలు 48 గంటలకు మించరాదని ఉత్తర్వులు**

**హైదరాబాద్**
తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని వాణిజ్య సంస్థల ఉద్యోగుల పనివేళలను సవరిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం ఉద్యోగులు రోజుకు పది గంటల వరకు పని చేసేందుకు అనుమతించబడతారు. అయితే వారంలో మొత్తం పనివేళలు 48 గంటలు మించకూడదని కూడా పేర్కొన్నారు.

వారం పరిమితిని దాటినట్లయితే యాజమాన్యాలు తప్పనిసరిగా ఉద్యోగులకు ఓవర్‌టైమ్ వేతనం చెల్లించాలని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు.ఇది ఉద్యోగుల శ్రమకు తగిన ప్రతిఫలం లభించేలా చూస్తుంది. అంతేకాకుండా రోజులో ఆరు గంటల పని తర్వాత కనీసం అరగంట విశ్రాంతి ఇవ్వడం తప్పనిసరిగా పేర్కొన్నారు. విశ్రాంతి సమయంతో కలిపి, ఒక ఉద్యోగిని పన్నెండు గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిబంధనలు ఉద్యోగుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, వారి పని జీవిత సమతుల్యతకు భరోసా కల్పిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఈ పనివేళల సవరణ, వ్యాపార కార్యకలాపాలను సులభతరం చేయాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా వచ్చింది. ఇది పెట్టుబడులను ఆకర్షించడానికి, వ్యాపార విస్తరణకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి దోహదపడుతుంది. గతంలో పనివేళలపై ఉన్న కొన్ని కఠిన నిబంధనలు వ్యాపారాలకు ఇబ్బందికరంగా మారేవని, ఈ సవరణల ద్వారా ఆ అడ్డంకులు తొలగిపోతాయని వ్యాపార వర్గాలు ఆశిస్తున్నాయి.

### కార్మికుల ప్రయోజనాల కోసం..

అయితే ఈ మార్పులు ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించకుండా, వారి శ్రేయస్సును కాపాడేలా పటిష్టమైన అమలు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. పనివేళల పరిమితి, ఓవర్‌టైమ్ చెల్లింపు, విశ్రాంతి సమయాలపై పారదర్శకత, పర్యవేక్షణ చాలా అవసరం.

ఈ నూతన నిబంధనలు తెలంగాణలో పారిశ్రామిక, వాణిజ్య రంగాల వృద్ధికి దోహదపడతాయని, అదే సమయంలో కార్మికుల ప్రయోజనాలను కూడా కాపాడతాయని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ సంస్కరణలు రాష్ట్రంలో ఉద్యోగుల హక్కులు, వ్యాపార వృద్ధి మధ్య సమతుల్యతను సాధించడంలో కీలక పాత్ర పోషించనున్నాయి.

# కలిసే వచ్చాం.. కలిసే ఉంటాం

**- 20 ఏళ్లకు కలిసిన అన్నదమ్ములు - మరాఠా రాజకీయాల్లో ఇంట్రెస్టింగ్ సీన్**



**ముంబై** మరాఠా రాజకీయాల్లో శనివారం ఆసక్తికరమైన, అరుదైన ఘటన చోటుచేసుకుంది. ఎప్పుడో 20 ఏళ్ల క్రితం విడిపోయిన అన్నదమ్ములు ఇప్పుడు ఒక్కటయ్యారు. వారే ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే. ముంబయి వేదికగా శనివారం వాయిస్ ఆఫ్ మరాఠీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే కలిసి హాజరయ్యారు. మహారాష్ట్రలో హిందీని మూడో భాషగా అమలు చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం తొలుత భావించింది. అయితే విమర్శలు రావటంతో త్రిభాషా విధానం అమలు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని తాజాగా నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఇది ప్రతిపక్షాల విజయమంటూ ముంబయిలో శనివారం వాయిస్ ఆఫ్ మరాఠీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శివసేన యూబీటీ నేత ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన అధినేత రాజ్ ఠాక్రే కుటుంబసమేతంగా హాజరయ్యారు. ఒకే వేదికపై కనిపించడం మాత్రమే కాదు విభేదాలను పక్కనపెట్టి ఆప్యాయంగా కనిపించారు. దీంతో రెండు పార్టీ శ్రేణులు సంబరపడుతున్నాయి. మరోవైపు 2005లో ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే విడిపోయారు. అయితే సుమారు 20 ఏళ్ల తర్వాత కలుసుకోవటం మరాఠా రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ఇక ఈ కార్యక్రమంలో రాజ్ ఠాక్రే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమను కలిపేందుకు బాల్ ఠాక్రే ఎంతో ప్రయత్నించినా సాధ్యం కాలేదని దేవేంద్ర ఫడ్నవీస్ కలిపారంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.బాల్ ఠాక్రే సైతం చేయలేకపోయిన పనిని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ చేశారంటూ రాజ్ ఠాక్రే సెటైర్లు వేశారు. మహారాష్ట్రకు వ్యతిరేకంగా ఫడ్నవీస్ నిర్ణయం తీసుకోవడం ద్వారా తమను తిరిగి కలిపారని ఆ రకంగా అనుకోకుండానే తమని ఒకే వేదిక పైకి చేర్చారన్నారు. మహారాష్ట్ర ఐక్యత విషయంలో ఇకపై తాము ఎప్పటికీ ఒక్కటిగానే ఉంటామని

మిగతా 2లో

## నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మితే
# చర్యలు తప్పవు
### - జిల్లా వ్యవసాయ అధికారి వినయ్



**మనోహరాబాద్ ( ప్రజాస్వరం ) :** జిల్లా వ్యాప్తంగా ఉన్న విత్తనాలు, ఎరువులు విక్రయించే దుఖా నాలను తనిఖీ చేయడం జరుగుతుందని నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్ అన్నారు. మనోహరాబాద్ మండలంలోని విత్తనాల మరియు ఎరువులు దుకానాల్లో శనివారం మండల వ్యవసాయాది ధికారిని స్రవంతి తో కలిసి తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరుశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మడం జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## ఎంపీ నీ పరామర్శించిన బీజేపీ నాయకులు



**మెదక్ జూలై 05 (ప్రజా స్వరం)** ఇటీవల ఎంపీ రఘునందన్ రావు కు కాలు కి శాస్త్ర చికిత్స జరిగిన విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు ఆయన ను స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ తొందరగా కోలుకొని ప్రజా క్షేత్రం లోకి తిరిగి రావాలని దేవుని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ బీజేపీ మండల అధ్యక్షురాలు బెండ వీణ, ఓబీసీ నాయకుడు బక్కావారి శివ, బూత్ అధ్యక్షుడు శశాంక్, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి వేడుకలకు
# మేయర్ విజయలక్ష్మి కి ఆహ్వానం



**మేడ్చల్ (ప్రజాస్వరం) :** మేడ్చల్:మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ షిరిడి సాయి సంస్థాన్ ఆధ్వర్యంలో సాయి బాబా దేవాలయంలో నిర్వహించే గురు పౌర్ణమి వేడుకలకు ఆలయ కమిటీ మెంబర్ బాలు యాదవ్ హైద్రాబాద్ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి ని శాలువతో సన్మానించి ఆహ్వాన పత్రికను అందచేశారు. ప్రతి సంవత్సరం శ్రీ షిరిడి సాయి సంస్థాన్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం సైతం మేడ్చల్ పట్టణంలోని శ్రీ షిరిడి సాయి సంస్థాన్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలకు హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని ఆహ్వానించారు..

## బీజేపీ ఛీఫ్ రామచందర్ రావుకు శుభాకాంక్షలు



**మనోహరాబాద్ , ( ప్రజాస్వరం) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఎన్. రామచందర్ రావు ను మనోహరాబాద్ మండలం పోతారం గ్రామానికి చెందిన బీజేపీ సోషల్ మీదియ కన్వీనర్ మంచి గిరీష్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కొత్త అధ్యక్షుల సూచనలు , ఆదేశాలతో మరింత కృషిచేస్తామని ఆయన తెలిపారు.

# ఘనంగా పీర్ల ఊరేగింపు





**మెదక్ జూలై 05 (ప్రజా స్వరం)** మొహరం పండుగ పురస్కరించుకొని మెదక్ పట్టణంలో శనివారం పీర్లను ఊరేగించారు. ఈ సందర్భంగా దయారా నుండి చమన్ వరకు ర్యాలీ గా వచ్చిన పీరు చమన్ లోని పీరు ను కలుసుకున్నాయి. ఈ రెండు పీర్ల ను చమన్ లో నిలిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చమన్ ప్రాంతం అంత కూడా జనం తో సందడిగా మారింది.

# అటవీ, రెవెన్యూ భూములపై జాయింట్ సర్వే చేయాలి

### - పూర్తి స్థాయి లో తనిఖీ చేయాలి...
### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....

**మెదక్ జూలై 05 (ప్రజా స్వరం)** అటవీ, రెవెన్యూ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు ఆదేశించారు. శనివారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ నగేష్ తో డీఎఫ్ఓ జోజి, ఆర్డీవోలు రమాదేవి, మహిపాల్ రెడ్డి, జై చంద్రారెడ్డి, సంబంధిత తహశీల్దార్ లతో టెలికాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి ఫారెస్ట్ రెవెన్యూ భూ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ, రెవెన్యూ రికార్డుల ప్రకారం భూ సమస్యలను రికాన్సిలేషన్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అటవీ భూములు, రెవెన్యూ భూములకు సంబంధించి అధికారులు జాయింట్ తనికి చేసి రిపోర్ట్ ఇవ్వాలన్నారు.

మండలాల వారీగా అసైన్మెంట్ రిజిస్టర్ వెరిఫై చేసి, పూర్తి స్థాయిలో తనిఖీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఏడి సర్వే ల్యాండ్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, తాసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మేడ్చల్‌లో ఘనంగా
# జగన్నాథ రథ యాత్ర



**మేడ్చల్, ( ప్రజాస్వరం) :** శ్రీ కృష్ణ పరమాత్ముడి నామస్మరణతో మేడ్చల్ పులకరించింది. జగన్నాథ రథయాత్ర ఆద్యంతం ఆధ్యాత్మికతను ద్విగుణీకృతం చేసింది.మేడ్చల్ లోని రాయల్ ఫంక్షన్ హాల్, బాలాజీ నగర్, ఉమా నగర్,జాతీయ రహదారి నుండి ప్రధాన వీధుల గుండా శనివారం జగన్నాథ రథయాత్ర కన్నుల పండువగా సాగింది. హరే కృష్ణ.. హరే రామ భజనలు,నృత్యాలతో భక్తులు పారవశ్యం చెందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరే క్రిష్ణ సేవ సమాజ్ ఆధ్వర్యంలో 6 వ సారి ఈ యొక్క రథ యాత్రన సాగుతోందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. హరే క్రిష్ణ సేవ సమాజ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహించే భగవద్గీత,భాగవతం, భగవంతుని కీర్తన తో పాటు మహా ప్రసాదం అందచేస్తారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.

## రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన
# వల్దాస్ మల్లేష్ గౌడ్



**మెదక్ జూలై 05 (ప్రజా స్వరం)** నూతన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన రామచందర్ రావు ని మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కు శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘసాని రాజు, మండల సీనియర్ నాయకులు నగేష్ గౌడ్, మహేందర్ గౌడ్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన బీజేపీ జిల్లా
## అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్



**మనోహరాబాద్ (ప్రజాస్వరం) :** కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావును ఆయన నివాసం లో మెదక్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ పరామర్శించారు. ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ , నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘసాని రాజు , మండల సీనియర్ నాయకులు నగేష్ గౌడ్ , మహేందర్ గౌడ్ , నరేష్ , ప్రణయ్ బీజేపీ , బీజేవైఎం నాయకులు ఎంపీని కలిసిన వారిలో ఉన్నారు.

## భువన్ సర్వే జియో టాకింగ్ పనుల పరిశీలన

బెల్లంపల్లి, : బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పెద్దనపల్లి రైల్వే స్టేషన్ ఏరియా లో గల భువన్ సర్వే జీయో ట్యాగింగ్ పనులను శనివారం మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా సదరు సిబ్బందికి పలు సలహాలు, సూచనలు కమిషనర్ చేశారు.

## దొంగిలించిన వస్తువులు లభ్యం

మంచిర్యాల, : బెల్లంపల్లి మండలంలో తాళ్ల గురిజాల రైతు వేదికలో దొంగిలించబడిన వస్తువులను తిరిగి వేదిక ముందు శనివారం గుర్తు తెలియని వ్యక్తులు ఉంచారు. గురువారం రాత్రి దొంగతనం జరగగా బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దీన్, ఎస్సై రమేష్ దర్యా చేశారు. మూడు లక్షల విలువైన వీడియో కాన్ఫరెన్స్ వస్తువులు, సౌండ్ బాక్స్ లు అక్కడ ఉంచి వెళ్లారు.

## వర్షానికి ఇల్లు కూలి వ్యక్తికి గాయాలు

సిర్పూర్,: సిర్పూర్ (టి) మండల కేంద్రంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రాత్రి చిలువేరు నాన్నయ్యకు చెందిన పెంకుటిల్లు కూలిపోయింది. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న వ్యక్తికి గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

కోరుట్ల, మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ మెట్ పల్లి పట్టణంలోని 11 వార్డులో తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి శనివారం ప్రజలకు అవగాహన కల్పించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఇంటి నుంచి ఇచ్చే తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తను వేరు వేరు చేసి మున్సిపల్ ఆటోలకు ఇవ్వాలని కోరారు. పట్టణంను చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

# ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

## మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్

హైదరాబాద్ ఆదివారం 6, జులై 2025


## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ఆలేరు, : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన బి.రాజుయాదవ్ (35) తనకున్న ఎకరం పొలంలో వరి సాగు చేస్తున్నాడు. గత రెండు సీజన్ల నుండి పంట ఎండిపోవడంతో రూ.2 లక్షలు అప్పు తెచ్చి బోరు వేసుకున్నాడు. అప్పు తెచ్చి వేసిన బోరు కూడా వృథా అవ్వడంతో, అప్పు తీర్చలేనని మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నాడు.

## వాలీ బాల్ టోర్నమెంట్ ప్రారంభం

కామారెడ్డి, : కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం తుజాల్ పూర్ గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీ బాల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వాలీబాల్ టోర్నమెంటును శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ రెండు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. విజేతలకు ఆదివారం బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మొదటి బహుమతికి 10 వేల రూపాయలు, 2వ బహుమతికి 6 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

జుక్కల్, : కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం కందర్ పల్లి గ్రామ పరిధిలో మున్సిపాలిటీ కమిషనర్ ఖాయూమ్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను శనివారం పరిశీలించారు. ఆయనతో పాటు మాజీ సొసైటీ వైస్ చైర్మన్ శేట్కర్ సంజీవ్ పటేల్, గ్రామ దేవాలయ ఉపాధ్యక్షులు కూర్మ నాగ్ నాథ్, భీమ్రావు పటేల్, నషీర్ మియా, మాజీ ఉపసర్పంచ్ పండరి, ఫరీద్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కేజ్వెల్ కిందపడి రైతు మృతి

బాన్సువాడ,: నిజామాబాద్ జిల్లా డొంకేశ్వర్ మండలం తొండాకూర్లో సాయంత్రం విషాద ఘటన జరిగింది. పొలం పనులు చేస్తుండగా నరేశ్ (35) నడుపుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి ఎలక్ట్రిక్ పోల్ ను ఢీకొట్టింది. ఈ సమయంలో తప్పించుకునే క్రమంలో కేజ్వెల్ కింద పడి నరేశ్ అక్కడికక్కడే మృతిచెందాడు.

## సున్నం చెరువులో కూల్చివేతలు..
## హైడ్రాకు కోర్టు ఆదేశాలు

జూబ్లీహిల్స్, : మాదాపూర్‌లోని సున్నం చెరువు వద్ద అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైకోర్టు సీరియస్ అయింది. అక్రమ నిర్మాణాలు కూల్చడానికి కూడా ఒక పద్ధతి ఉంటుందని, ఎన్నిసార్లు చెప్పినా తీరు మారదా? అంటూ హైడ్రాపై ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధితులు హైకోర్టును ఆశ్రయించడంతో విచారణ చేపట్టింది.
సున్నం చెరువు పునరుద్ధరణకు అనుమతి కోరుతూ హైకోర్టుకు దరఖాస్తు చేయాలని, అప్పటివరకు ఎలాంటి కూల్చివేతలు చేపట్టొద్దని ఆదేశాలు జారీ చేసింది.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ఆశయ
## సాధనకు అందరూ కృషి చేయాలి

ఉప్పల్, : దేశ సామాజిక న్యాయం సాధనకు గొప్ప కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం హబ్సి గూడ చౌరస్తాలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రావు విగ్రహా ఆవిష్కరణలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీస్ అధినేత మంద కృష్ణ మాదిగతో కలిసి పాల్గొనడం జరిగింది. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది అని ఎమ్మెల్యే అన్నారు.

## చార్మినార్ భాగ్యలక్ష్మి
## దేవాలయంలో బీజేపీ అధ్యక్షుడు

చార్మినార్ : తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు, ఎన్. రామచందర్ రావు శనివారం హైదరాబాద్ చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయాన్ని సందర్శించారు. ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన పదవిలో విజయవంతంగా కొనసాగాలని దేవిని ప్రార్థించారు. ఆయనతో పాటు పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు దేవాలయాన్ని సందర్శించారు. ఈ పూజను ఆయన బాధ్యతల ప్రారంభానికి శుభసూచకంగా చూస్తున్నారు.

## ఆదిత్య ఫార్మసీ ఎండి
## నరసింహ మూర్తి రాజు ఆత్మహత్య

**విజయవాడ** ఆదిత్య ఫార్మసీ ఎండి నరసింహ మూర్తి రాజు ఆత్మహత్య చేసుకున్నారు. అయోధ్య నగర్ క్షత్రియ భవన్లో ఆత్మహత్య చేసుకునక్నారు. గత ఏడాది స్నేహితుడిని హత్య చేసిన కేసులో నిందితుడుగా నరసింహ మూర్తి రాజు. వున్నారు. హత్య కేసులో బెయిల్ బయటకు వచ్చిన అనూహ్యంగా ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్ఆరు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటక,ఆంధ్ర,తెలంగాణ మూడు రాష్ట్రాల్లో ఆదిత్య పార్మసినీ న నరసింహమూర్తి రాజు విస్తారించారు. ఆత్మహత్య చేసుకున్న గదిలో లేఖను స్వాధీనం చేసుకున్నారు,

### వారం రోజుల్లో ఇందిరమ్మల ఇళ్ల లబ్దిదారులకు డబ్బులు వేయాలి

హుజూరాబాద్ హుజూరాబాద్ నియోజక వర్గం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారులకు వారం పది రోజుల్లో అకౌంట్లలో డబ్బులు వేయకపోతే లబ్ది దారుల కుటుంబాలతో కలిసి ఆందోళన చేస్తానని హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు.కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజక వర్గం లో నలభై వేల మంది ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైతే వాటిలో కేవలం పదిహేను వందల మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు ఇచ్చారని, అందులో కొంత మంది లబ్ధిదారులకు గత ఇరవై సంవత్సరాల క్రితం సిమెంట్ బస్తాలు మూడు వేల రూపాయలు ప్రభుత్వం నుండి తీసుకున్నా రని వారి మంజూరు పత్రాలు రద్దయ్యయని అధికారులు అంటున్నారని ఇందిరమ్మ ఇళ్లు వచ్చిందని పాత ఇల్లు తొలగించి అప్పులు చేసి ఇళ్లు కట్టుకునే సమయం లో అధికారులు ఈ విధం గా అనడం అన్యాయమని కౌశిక్ రెడ్డి అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు ఇచ్చిన వారికి డబ్బులు ఇవ్వకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. అదే విధం గా దళిత బంధు ఇచ్చిన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం లేదని ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని కౌశిక్ రెడ్డి అన్నారు.

## జగన్ రావడం ఖాయం..రైతులను కలవడం ఖాయం

**చిత్తూరు** చిత్తూరు జిల్లాలో మామిడి రైతులు అవస్థలు పడుతున్నారు. రైతుల కోసం బంగారుపాల్యం గ్రామానికి వై ఎస్ జగన్ వస్తున్నారు. .అప్పుడే కూటమి నాయకులు రైతులను వేదింపులకు గురిచేస్తున్నారని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ టిటిడి చైర్మన్ కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. జగన్ చూస్తే కూటమి నాయకుల భయం, అందుకే రైతులను రాకుండా అడ్డుకొంటున్నారు. మరోపక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులను భయపెడుతున్నారు. జనసేన, టిడిపి వారు జగన్ పర్యటన రద్దు అయిందని అంటున్నారు.

# హిందువుల తొలి పండుగ
# తొలి ఏకాదశి-నేడు తొలి ఏకాదశి పర్వదినం




హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి ఈ పర్వదినంతోనే మన పండగలు మొదలవుతాయి. వరసగా వినాయక చవితి, దసరా, దీపావళి, సంక్రాంతి పండగలు వస్తాయి. హైందవ సంస్కృతిలో తొలి ఏకాదశికి విశేష స్థానముంది. దీన్ని 'శయనైకాదశి' అని, 'హరి వాసరం', 'పేలాల పండగ' అని కూడా పిలుస్తారు. తొలి ఏకాదశి సందర్భంగా.. ఈ పండగ విశిష్టత, పూజా విధానం గురించి తెలుసుకుందాం..ఒక ఏడాదిలో 24 ఏకాదశులు వస్తాయి. వీటిలో ఆషాఢ శుద్ధ ఏకాదశిని 'తొలి ఏకాదశి ' గా పిలుస్తారు. పురాణాల ప్రకారం.. శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపై నాలుగు నెలల పాటు శయనిస్తాడు. అక్టోబర్ లేదా నవంబర్ నెలల్లో వచ్చే ప్రబోధినీ ఏకాదశి ఆయన తిరిగి మేల్కొంటాడు.ఈ నాలుగు నెలల్ని చాతుర్మాసాలుగా వ్యవహరిస్తారు. తొలి ఏకాదశి నుంచి 4 నెలల పాటు చాతుర్మాస దీక్షను ఆచరిస్తారు. ఈ నాలుగు నెలలు స్వామి వారు పాతాళ లోకంలో బలి చక్రవర్తి వద్ద ఉండి కార్తీక పౌర్ణమి నాడు తిరిగి వస్తాడని పురాణగాథ ఒకటి ప్రాచుర్యంలో ఉంది.ఉత్తరాయణంలో కంటే దక్షిణాయనంలో పర్వదినాలు ఎక్కువగా వస్తాయి. వాతావరణంలో మార్పులు అధికంగా సంభవించే కాలం కూడా ఇదే. కాబట్టి ఈ కాలంలో ఆరోగ్య పరిరక్షణా నియమాలు ఆచరించాలి. అందువల్ల ఈ కాలంలో పెద్దలు వ్రతాలు, పూజలు ఆచరించాలని నిర్దేశించారు. అంటే తొలి ఏకాదశి ఉపవాస దీక్ష ఆరోగ్య పరంగానూ మనకు మేలు చేస్తుందన్నమాట.కృతయుగంలో మురాసురుడనే రాక్షసుడు.. బ్రహ్మ వరంతో దేవతలను, రుషులను హింసించాడని మరో కథ ప్రాచుర్యంలో ఉంది. ఆ రాక్షసుడితో శ్రీమహావిష్ణువు వెయ్యేళ్లు పోరాడి, అలసిపోయి ఓ గుహలో విశ్రాంతి తీసుకుంటుండగా.. శ్రీహరి శరీరం నుంచి ఓ కన్య ఆవిర్భవించి, ఆ రాక్షసుణ్ని అంతం చేసిందట. ఇందుకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఆ కన్యను వరం కోరుకోమనగా.. తాను విష్ణుప్రియగా లోకం చేత పూజలు అందుకోవాలని కోరుకుందట.నాటి నుంచి ఆమె 'ఏకాదశి' తిథిగా వ్యవహారంలోకి వచ్చింది. అప్పటి నుంచి సాధువులు, భక్తులు 'ఏకాదశి' వ్రతం ఆచరించి విష్ణు సాయుజ్యం పొందినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. అంబరీషుడు, మాంధాత, తదితర పురాణ పురుషులు ఏకాదశి వ్రతాన్ని ఆచరించినట్లు రుషులు చెబుతారు.చఏకాదశి పర్వదినాన ఏం చేయాలి?చఏకాదశి రోజున ఉపవాసం ఉండాలి. ఆ రోజు రాత్రంతా జాగరణ చేయాలి. ఈ సమయంలో విష్ణు సహస్రనామ పారాయణ, విష్ణుమూర్తికి సంబంధించిన భాగవతాన్ని చదువుకోవడం లాంటివి చేయాలి. మరుసటి రోజైన ద్వాదశి నాడు సమీపంలోని దేవాలయానికి వెళ్లి ఉపవాస దీక్షను విరమించాలి. తొలి ఏకాదశి రోజున ఆవులను పూజిస్తే విశేష ఫలితాలు కలుగుతాయని చెబుతారు.తొలి ఏకాదశి నాడు పేలాల పిండిని తప్పక తినాలని పెద్దలు చెబుతారు. పేలాలు పితృదేవతలకు ఎంతో ఇష్టమైనవి. అంతే కాకుండా మనకు జన్మనిచ్చిన పూర్వీకులను పండగ రోజున గుర్తు చేసుకోవడం మన బాధ్యత.వాతావరణ పరిస్థితుల్లో మార్పు వచ్చే కాలం కాబట్టి మన శరీరం ఆరోగ్యపరంగా అనేక మార్పులకు లోనవుతుంది. గ్రీష్మ రుతువు ముగిసిన తర్వాత వర్ష రుతువు ప్రారంభమయ్యే కాలంలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోతాయి. ఈ సమయంలో శరీరానికి పేలాల పిండి వేడిని కలగజేస్తుంది. అందువల్ల ఈ రోజున ఆలయాల్లో, ఇళ్లలో పేలాల పిండిని ప్రసాదంగా పంచడం ఆనవాయితీగా వస్తోంది.

## ఓ మహిళను చిత్ర హింసలు
## పెట్టిన దొంగ బాబా

**నారాయణపేట** మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఓ మసీద్ దగ్గర దారుణం చోటుచేసుకుంది. నేనే దేవున్ని అని అమాయక ప్రజలను బాబాలు మోసం చేస్తూ, వారిని చిత్ర హింసలు పెడుతున్నారు. మంత్రాల, పేరుతో అమాయక ప్రజల దగ్గర వేలకు వేలు డబ్బులు వసూలు చేస్తూ, తమ జేబులను నింపుకుంటున్నారు. పట్టణ కేంద్రంలో ఉన్న ఓ మసీద్ దగ్గర విచిత్ర సంఘటన చోటుచేసుకుంది. ఓ బాబా ఊగుతూ నేనే దేవుడిని అని ఓ మహిళను దారుణంగా లోడ్డుతో కొడుతు చిత్ర హింసలు పెట్టాడు. దేవుని పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న, ఇలాంటి దొంగ బాబాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలు, హిందూ సంఘాలు అతడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకుందాం

**మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

**సికింద్రాబాద్** సికింద్రాబాద్ లోని. మహంకాళి ఆలయంలో 268 దేవాలయాలకు బోనాల ఉత్సవాలు చెక్కులను పంపిణీ చేసారు. ఎమ్మెల్యే తలసాని, డిప్యూటీ మేయర్ శ్రీలత, సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ కోట నీలిమ,అధికారులు చెక్కులను అందజేసారు. తలసాని మాట్లాడుతూ మన బోనాలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు వచ్చింది. సంస్కృతి, సాంప్రదాయాలను పెంపొందించే విధంగా బోనాలు. ప్రయివేట్ దేవాలయాలకు కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే బోనాలకు రాష్ట్ర పండుగగా గుర్తింపు వచ్చిందని అన్నారు.

## బంజారా మహావీరుడు లక్కీషా చరిత్ర పై
## పరిశోధన చేయాల్సిన అవసరం వుంది

**హైదరాబాద్** లక్కీషా బంజారా చరిత్ర పై పరిశోధన చేయాల్సిన అవసరం ఉందని మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ అన్నారు. గిరిజన శక్తి, భారత్ గోర్ బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బంజారా మహావీరుడు చక్రవర్తి లక్కీషా బంజారా 445వ జయంతి కార్యక్రమాన్ని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు డా. వెంకటేష్ చౌహన్, గిరిజన జేఏసీ చైర్మన్ రాజేష్ నాయక్ సభ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ లక్కీ షాప్ బంజారా గొప్పతనం దేశవ్యాప్తంగా తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.భారత్ గోర్ బంజారా సేవా సమితి జాతీయ అధ్యక్షులు జగన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో ఒక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి ఆయన చరిత్ర పైన ఒక మ్యూజియం ఏర్పాటు చేయాలన్నారు.

## అంతరాష్ట్ర గంజాయి
## ముఠా గుట్టు రట్టు చేసిన రైల్వే పోలీసులు




**సికింద్రాబాద్** సికింద్రాబద్ రైల్వే పోలీసులు అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టు రట్టు చేసారు. ముగ్గురు మహిళలతో పాటు ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వారి నుండి ? 22.93లక్షల విలువైన 46కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులు మహారాష్ట్రకు చెందిన వారిగా గుర్తించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో ముఠా పట్టుబడింది. ఒరిస్సా నుండి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు జీఆర్పీ డీస్పీ జావేద్ వెల్లడించారు. జీఆర్పీ పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన ఆకస్మిక తనిఖీల్లో ఆర్పీ ఎఫ్, ఈగల్ టీం పోలీసులు పాల్గొన్నట్లు వెల్లడించారు

## బీబీకా ఆలంను దర్శించుకున్న మంత్రులు

**హైదరాబాద్** మోహర్రం సంతాప దినం 10వ రోజు ఆదివారం నాడు ఏనుగు పై బీబీ క అలం ఉరిగింపు కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. శనివారం నాడు ష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మైనారిటీ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ తో కలిసి బీబీ కా అలవ లోని బీబీ క అలంను దర్శించుకొని ధట్టిలు సమర్పించి, ఏర్పాట్లను పరిశీలించారు.
జూలై 6, ఆదివారం డబీర్ పుర లోని బీబీ కా అలవ నుండి ఏనుగు పై బీబీ క అలం ఊరేగింపు ప్రారరంభం అయ్యి షేక్ ఫైజ్ కామన్, యాకుత్పురా, కోట్ల అలీ జా, సర్దార్ మహల్, చార్మినార్, గుల్జార్ హౌస్, పంజే షా, మండి మిరాలం, పురాని హావేలి, దరూల్ శిఫ, మీదుగా చదర్ఘాట్ వరకు కొనసాగుతుంది.

## వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో
## జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్ష



**సిద్దిపేట** ఆయిల్ ఫెడ్, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్షా నిర్వహించారు, ముందుగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణజిల్లాలో ఇప్పటి వరకు 12339 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగవుతుందని అలాగే 2025-26సంవత్సరానికి గాను 6500ఎకరాల లక్ష్యం పెట్టుకొని ఇప్పటివరకు 3400 ఎకరాలు 847 మంది రైతులను గుర్తించడం జరిగిందన్నారు. 258 రైతుల నుండి 1901 ఎకరాల డిడి కలెక్షన్, ని 61 రైతుల నుండి 350 ఎకరాల మొక్కలు పెట్టామని అన్నారు.. జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట 1850 టన్నుల గెలలు కటింగ్ చేసి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట లో ఉన్న ఫ్యాక్టరీ పంపినట్లు తెలిపారు.
ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ఫార్మసీ రిజిస్ట్రీ పూర్తి చేసి జిల్లా రైతులకు కేంద్రం అందించే అన్ని సౌలభ్యాలు అందేలా పని చెయ్యాలని ఆదేశించారు.జిల్లాలో పర్టీలైజర్ దుకాణాల పర్యవేక్షణ సైతం పూర్తి చెయ్యాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లాకు ఇచ్చిన 6500 ఎకరాల లక్షాన్ని తప్పనిసరిగా పూర్తి చెయ్యాలి. క్షేత్ర స్థాయిలో అధికారులు రైతుల ఇంటికి వెళ్ళి ఆయిల్ పాం వల్ల కలిగే లాభాలు తెలుపి ప్రేరణ కల్పించాలి. గ్రామాల్లో అయిల్ ఫాం సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలి. రైతులకు ఆయిల్ ఫాం గుర్చి వివరంగా తెలియడం కోసం ఇది వరకు ఆయిల్ ఫాం పంట వేసి లాభాలను ఆర్జించిన రైతులను మరియు ఆయా పంటలను క్షేత్ర స్థాయిలో విక్షీంచేందుకు చర్యలు తీసుకోవాలని అదికారులకు తెలిపారు.ఆయిల్ పాం సాగులో దశలు రైతులను ఎంపిక చెయ్యడం, డిడి కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే పక్రియను వెంటవెంటనే పూర్తి చెయ్యాలి. పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్ళించాలి. ప్రోగ్రేస్ తక్కువ ఉన్న క్లస్టర్ లలో ఈ సీజన్ పంట పూర్తైన తర్వాత రైతులను గుర్తించాలి.ఆయిల్ ఫైడ్ అధికారులు ఇదివరకు వేసిన రైతులను ఒక ప్రణాళిక ప్రకారం తరచు కలిసి వారి యొక్క అనుభవాలను, సమస్యలు, ఇతరత్రా విషయాల గూర్చి చర్చించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ఫ్రేడ్ కార్పొరేషన్ అధికారులు రైతు వేదిక మరియు డివిజన్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి రైతులు ప్రోత్సహించాలని కలెక్షన్ సెంటర్ సైతం ప్రోగ్రెస్ ఉండేలా చూసుకోవాలని అందరు సమన్వయంతో 100% పూర్తి లక్ష్యాన్ని చేరేవిధంగా పని చేయ్యాలని అదికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఆయిల్ ఫైడ్ జాయింట్ డైరెక్టర్ సునీత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


%Edited, Printed, Published and Owned by PURAM MAHESHWAR Printed at HARI HARA ART PRINTERS,H.No.6-185,Toopran,Dist.Medak, Telangana-502336. and Published at H.No. 4-50/18,Kallakal, Vill-Kallakal,(PO). Kadlakal,(M) Manoharabad, Dist.Medak-Telangana -502336. Editor: PURAM MAHESHWAR. RNI. No:TELTEL/2006/17154. Cell:800860999